ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 179 | పేజీలు: 6 | వెల: రూ.3/- | సోమవారం 2 నవంబర్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి



1984 సిక్కుల మారణకాండకు

క్షమాపణ చెప్పాలి

ఇండియా బ్లాక్ ర్యాలీపై రాహుల్ గాంధీని విమర్శించిన బీజేపీ చీఫ్ నితిన్ నబిన్

న్యూఢిల్లీ, నవంబర్ 1 (ప్రభాత ఉదయం)

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఆదివారం కాంగ్రెస్ నాయకుడిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.రాహుల్ గాంధీఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో నవంబర్ 1న ఇండియా బ్లాక్ నిర్వహించిన ర్యాలీపై నబిన్ తీవ్ర విమర్శలు చేశారు. 1984 సిక్కు వ్యతిరేక అల్లర్లకు క్షమాపణ చెప్పడానికి బదులుగా గాంధీ నిరసన చేపట్టారని నబిన్ ఆరోపించారు. రోహ్‌తక్‌లో ఒక సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ,బీజేపీ1984 నవంబర్ 1న జరిగిన హింసాకాండకు నిరసన ప్రదర్శనలు చేపట్టడం కాకుండా, సిక్కు సమాజం నుండి కాంగ్రెస్ క్షమాపణ కోరి ఉండాల్సిందని రాష్ట్రపతి అన్నారు.“1984 నవంబర్ 1న మన సిక్కు సోదరులు దారుణమైన మారణకాండకు గురయ్యారు. కాంగ్రెస్ దానికి ప్రాయశ్చిత్తం చేసుకుని క్షమాపణ చెప్పి ఉండాల్సింది. కానీ ఈ రోజు వారు నిరసన తెలిపేందుకు వీధుల్లోకి వచ్చారు,” అని ఆయన అన్నారు.కాంగ్రెస్ రాయ్‌బరేలీ ఎంపీని లక్ష్యంగా చేసుకుని, సిక్కు వ్యతిరేక అల్లర్ల అనంతరం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చేసిన వివాదాస్పద వ్యాఖ్య “ఒక పెద్ద చెట్టు కూలితే, భూమి కంపించిపోతుంది” నబిన్ ప్రస్తావించారు.

రామ్‌లీలా మైదానంలో

ఇండియా కూటమి గర్జన

ఓట్ల తొలగింపు వివాదంపై చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, మమతా బెనర్జీ, అఖిలేష్ యాదవ్ డిమాండ్.

ఓటు హక్కు పరిరక్షణకు ఇండియా కూటమి పోరు!

సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామాకు ప్రతిపక్షాల డిమాండ్

రాంలీలా మైదానంలో ‘ఓట్ బచావో.. దేశ్ బచావో’ మహా ర్యాలీ



న్యూఢిల్లీ, నవంబర్ 1 (ప్రభాత ఉదయం)

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భారీ అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ ఇండియా కూటమి ఢిల్లీలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని ప్రతిపక్ష నేతలు డిమాండ్ చేశారు. ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించిన ‘చలో ఢిల్లీ--ఓట్ బచావో, దేశ్ బచావో’ సభకు కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన ఎన్నికల సంఘం తన స్వతంత్రతను కోల్పోయి బీజేపీ ప్రభుత్వ అభిప్రాయాలకు అనుగుణంగా పనిచేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పేరుతో దేశంలోని అర్హులైన పౌరుల ఓటు హక్కును తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘంలోని ఇతర కమిషనర్ల అభిప్రాయాలను సైతం ప్రధాన ఎన్నికల కమిషనర్ పరిగణనలోకి తీసుకోవడం లేదని స్వయంగా కమిషనర్లు పేర్కొనడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోందని అన్నారు.

ఢిల్లీలోని రాంలీలా మైదానంలో ఇండియా కూటమి నిర్వహించిన ‘చలో ఢిల్లీ -- ఓట్ బచావో, దేశ్ బచావో’ మహా ర్యాలీకి హాజరైన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కార్యకర్తలను ఉద్దేశించి

..మిగతా 3లో

ఇది అచ్చ కాంగ్రెస్ కాదు.. లుచ్చా కాంగ్రెస్

ఆదిలాబాద్‌లో కేటీఆర్ ధ్వజం

750 టీఎంసీల నీళ్లు పోయినా మోటార్లు ఆన్ చేయలేదు

రేవంత్ పాలనపై తీవ్ర విమర్శలు

ఆదిలాబాద్ నవంబర్ 1 (ప్రభాత ఉదయం)

రైతాంగ సమస్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించిన ‘రైతు గర్జన’ సభలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థ విధానాల కారణంగానే రాష్ట్రంలో సుమారు 35 లక్షల ఎకరాల్లో వానాకాలం పంట తీవ్రంగా దెబ్బతిన్నదని ఆయన



ఆరోపించారు. స్థానిక నేత భార్గవ్ దేశ్‌పాండేతో కలిసి సభలో పాల్గొన్న కేటీఆర్, కేసీఆర్ నాయకత్వమే తెలంగాణ రైతులకు శ్రీరామరక్ష అని స్పష్టం చేశారు.

750 టీఎంసీల నీళ్లు వృథా.. మోటార్లు ఎందుకు ఆన్ చేయలేదు?

గోదావరి నదిలో వరద నీరు పుష్కలంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని కేటీఆర్ మండిపడ్డారు. “నాలుగు నెలల క్రితమే కన్నేపల్లి పంప్‌హౌస్ వద్ద లక్ష క్యూసెక్కుల నీళ్లు ప్రవహిస్తున్నప్పుడు మోటార్లు ఆన్ చేసి రిజర్వాయర్లను నింపమని కోరినా ప్రభుత్వం పట్టించుకోలేదు. ఫలితంగా ఇప్పటివరకు దాదాపు 750 టీఎంసీల నీళ్లు వృథాగా సముద్రంలో కలిసిపోయాయి” అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఫోన్ ట్యాపింగ్ కేసు సిద్దిపేటకు బదిలీ..

హరీశ్ రావుపై ఎఫ్ఐఆర్ నమోదు..

సిద్దిపేట, నవంబర్ 1 (ప్రభాత ఉదయం)



తెలంగాణ రాజకీయాల్లో ఫోన్ ట్యాపింగ్ కేసు వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావుపై చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సిద్దిపేట వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఇప్పటికే హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసును భౌగోళిక పరిధి కారణంగా సిద్దిపేటకు బదిలీ చేశారు. దీంతో పోలీసులు కొత్తగా 496/2026 క్రైమ్ నంబర్‌తో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్ కాపీతో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ సందర్భంగా చక్రధర్ గౌడ్ తన మూడు ఫోన్ నంబర్లను అక్రమంగా ట్యాప్ చేసినట్లు ఫిర్యాదులో ఆరోపించారు. తన ఫోన్లతో పాటు భార్య ఫోన్‌ను కూడా ట్యాప్ చేసి, వ్యక్తిగత సంభాషణలు, కీలక సమాచారాన్ని సేకరించినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా తన కుటుంబ సభ్యులు, బంధువులు, అనుచరులపైనా నిఘా పెట్టినట్లు తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా సేకరించిన సమాచారాన్ని ఉపయోగించి తనను రాజకీయంగా ఇబ్బందులకు గురిచేశారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. రాజకీయ కార్యక్రమాలు నిర్వహించకుండా బెదిరింపులకు పాల్పడ్డారని, బీఆర్ఎస్‌లో చేరాలని ఒత్తిడి తీసుకొచ్చారని ఆరోపించారు. పార్టీలో చేరకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించినట్లు చక్రధర్ గౌడ్ ఫిర్యాదులో ప్రస్తావించారు.



రాప్తాడు నిందితుడిపై కాల్పులు

పోలీసులపై తిరగబడ్డ హేమంత్

అనంతపురం నవంబర్ 1 (ప్రభాత ఉదయం)

రాప్తాడు కేసులో నిందితుడిగా ఉన్న హేమంత్‌పై పోలీసులు కాల్పులు జరిపారు. ఆత్మకూరు అటవీ ప్రాంతంలో హేమంత్ ఉన్నట్లు గుర్తించిన పోలీసులు.. అతడిని పట్టుకునేందుకు వెళ్లారు. ఈ క్రమంలో నిందితుడు పోలీసులపై తిరగబడటంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. దీంతో పోలీసులు అతడిపై కాల్పులు జరిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాప్తాడు ఘటనకు సంబంధించి నిందితుడు హేమంత్ కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో అతడు ఆత్మకూరు అటవీ ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని హేమంత్‌ను అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించారు. అయితే పోలీసులను ప్రతిఘటిస్తూ హేమంత్ తిరగబడినట్లు తెలుస్తోంది. దీంతో

..మిగతా 2లో

పోలింగ్ ప్రశాంతం

3న కౌంటింగ్

కలెక్టర్, ఎస్పీల ఫిర్యాదుల ఆధారంగా చర్యలు

ఎస్ ఈ సీ అనిల్ చంద్ర వ్యాఖ్యలు


అమరావతి, నవంబర్ 1 (ప్రభాత ఉదయం)

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎస్ఈసీ అనిల్ చంద్ర పునేఠా మీడియా సమావేశంలో మాట్లాడారు. పులివెందుల అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. పులివెందుల అంశం మీద ఎస్పీతో మాట్లాడినట్టుగా వెల్లడించారు. నివేదిక వస్తే చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. ఏవైనా సమస్యలు ఉంటే.. అధికారులు నివేదిక పంపుతారని చెప్పారు. కలెక్టర్, ఎస్పీ, ఎన్నికల పరిశీలకులు ఇచ్చిన నివేదికల ఆధారంగానే రాష్ట్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

కొన్ని జిల్లాల్లో చిన్న చిన్న ఫిర్యాదులు వచ్చాయి. మరికొన్ని జిల్లాల నుంచి అసలు ఫిర్యాదులు రాలేదు. శ్రీకాకుళం నుంచి గుంటూరు వరకు ఏ జిల్లాలోనూ పోలింగ్ సమస్యలు లేవు. అనంతపురం, పల్నాడు జిల్లాల నుంచి కొన్ని ఫిర్యాదులు వచ్చాయి. ఆయా జిల్లాల నుంచి వచ్చిన ఆధారాలు చూసి నిర్ణయం తీసుకుంటాం.’ అని ఎస్ఈసీ పునేఠా అన్నారు.వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్

..మిగతా 2లో





అసాధారణ ఉష్ణోగ్రతలు

రాష్ట్రంపై ఎల్ నినో ప్రభావం.. భారత్‌లో 55 వేల మరణాలు

న్యూఢిల్లీ, నవంబర్ 1 (ప్రభాత ఉదయం)

ఎల్‌నినో ప్రభావంతో 2027 మార్చి వరకు అసాధారణ స్థాయిలో ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి. తాజాగా క్లైమేట్ ఇంపాక్ట్ ల్యాబ్ రూపొందించిన ఓ ట్రాకర్ రాబోయే ఆరు నెలల్లో ప్రపంచవ్యాప్తంగా 3.73 లక్షల మంది ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని అంచనా వేసింది. భారత్‌లో సుమారు 55 వేల మరణాలు సంభవించవచ్చని షాకిచ్చింది. ఎల్‌నినో ప్రభావంతో 2027 మార్చి వరకు అసాధారణ స్థాయిలో ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి. తాజాగా క్లైమేట్

..మిగతా 2లో

యువత పారిశ్రామికంగా ఎదగాలి: ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి





గద్వాలలో డ్రిప్ పైపుల రీసైక్లింగ్ పరిశ్రమకు శ్రీకారం

ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో నూతన పరిశ్రమకు భూమిపూజ

పాల్గొన్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి దంపతులు

పాత డ్రిప్ పైపుల నుంచి నూతన పైపుల తయారీ

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 1 (ప్రభాత ఉదయం)

గద్వాల జిల్లా కేంద్రంలోని ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో వ్యవసాయ రంగంలో వినియోగించి పాడైపోయిన డ్రిప్ పైపులను రీసైక్లింగ్ చేసి, నూతన డ్రిప్ పైపులను తయారు చేసే పారిశ్రామిక యూనిట్‌కు శ్రీకారం చుట్టారు. ఈ నూతన పరిశ్రమ ఏర్పాటు పనులకు ఆదివారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి-జ్యోతి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై భూమిపూజ నిర్వహించి, పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా పరిశ్రమ నిర్వాహకులు ప్రదీప్ రెడ్డి, ఎస్‌వీఆర్ రాజు, ఎర్రమట్టి వీధి రాజులు ఎమ్మెల్యే దంపతులకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు.

రీసైక్లింగ్ ప్రక్రియ -- పర్యావరణానికి మేలు

పొలాల్లో వినియోగించి లీకేజీల కారణంగా పాడైపోయిన డ్రిప్ పైపులను సేకరించి, స్క్రాప్ రూపంలో కొనుగోలు చేస్తారు. అనంతరం వాటిని రీసైక్లింగ్ ప్రక్రియ ద్వారా పౌడర్‌గా మార్చి, తిరిగి నూతన డ్రిప్ పైపుల తయారీకి వినియోగిస్తారు. ఈ పరిశ్రమ ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాల పునర్వినియోగం జరగడమే కాకుండా, పర్యావరణానికి మేలు చేకూరుతుందని, నూతన ఉత్పత్తుల తయారీకి మంచి అవకాశం ఏర్పడుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ...”పరిశ్రమ నిర్వాహకులు ప్రదీప్‌రెడ్డి, ఎస్‌వీఆర్ రాజులతో పాటు వారికి సహకారం అందిస్తున్న లోకేష్ చారి, ఎర్రమట్టి వీధి రాజు, కౌన్సిలర్ చంద్రశేఖర్‌లను ప్రత్యేకంగా అభినందించారు. పరిశ్రమ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, వ్యాపార రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలి అని ఆకాంక్షించారు.గద్వాల ప్రాంతంలో ఇలాంటి నూతన పరిశ్రమల ఏర్పాటుతో వ్యాపార, పారిశ్రామిక కార్యకలాపాలు విస్తరించి, స్థానికులకు అవకాశాలు పెరగాలి అని సూచించారు. ఈకార్యక్రమంలో గద్వాల మున్సిపల్ చైర్‌పర్సన్ తుమ్మల జయలక్ష్మివైస్ చైర్మన్ శంకర్‌ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి, బండ్ల రాజశేఖర్‌రెడ్డిలమాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్‌గౌడ్, కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం: ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

గద్వాలలో నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, హాస్టల్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 1(ప్రభాత ఉదయం)

నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు హాస్పిటల్లో మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం గద్వాల పట్టణంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవనం , వసతి గృహాన్ని (హాస్టల్) గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ఆయన సతీమణి బండ్ల జ్యోతి తో కలిసి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ప్రారంభోత్సవం అనంతరం ఎమ్మెల్యే దంపతులు కళాశాల ప్రాంగణమంతా కలయ తిరిగి, తరగతి గదులు, విద్యార్థుల వసతులు మరియు మౌలిక సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అత్యాధునిక హంగులతో, ఉన్నత ప్రమాణాలతో కళాశాల భవనాన్ని తీర్చిదిద్దడం పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గద్వాల , పరిసర ప్రాంతాల విద్యార్థులకు నర్సింగ్ విద్యను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. స్థానికంగానే ఉన్నత స్థాయి నర్సింగ్ విద్య అభ్యసించే అవకాశం కలగడం ఎంతో శుభపరిణామమన్నారు.వైద్య రంగంలో కీలక పాత్ర: వైద్య వైద్యసేవల విభాగంలో నర్సింగ్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని, ఈ కళాశాల భవిష్యత్తులో అత్యుత్తమ నైపుణ్యం కలిగిన సిబ్బందిని అందిస్తుందని





ఆశాభావం వ్యక్తం చేశారు. నర్సింగ్ విద్యార్థులు మదర్ థెరిస్సాను స్ఫూర్తిగా తీసుకుని, రోగులు, ప్రజలకు దయాగుణంతో మెరుగైన వైద్య సేవలు అందించాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ ఆసుపత్రిలోని ‘స్టాఫ్ నర్స్’ పోస్టుల భర్తీలో ఈ నర్సింగ్ కళాశాల విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.నర్సింగ్ కళాశాలలో చదువుతూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన విద్యార్థుల జ్ఞాపకార్థం కళాశాలలోని ఒక ల్యాబ్‌కు వారి పేరును కేటాయించాలని సూచించారు. భవిష్యత్తులో ఈ ప్రాంతాన్ని మెడికల్ హబ్‌గా అభివృద్ధి చేస్తామని, ఆసుపత్రి, నర్సింగ్ కాలేజీ, మెడికల్ కాలేజీ అన్నింటినీ ఒకే ప్రాంగణంలోకి తెచ్చి ప్రజలకు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గద్వాల మున్సిపల్ చైర్‌పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్, జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, గడ్డం కృష్ణారెడ్డి, బండ్ల రాజశేఖర్ రెడ్డి, సత్య రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబురామన్ గౌడ, ఎల్జీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, మాజీ ఎంపీపీ విజయ్, రాజా రెడ్డి, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జలమండలి మూడు రీజియన్లలో

గ్రీన్ వాటర్ ట్యాంకర్ల సేవలు ప్రారంభం





తెలంగాణ సచివాలయంలోనూ గ్రీన్ వాటర్ ట్యాంకర్లకు శ్రీకారం

సచివాలయంలో రోజుకు 50 వేల లీటర్ల తాగునీటి పాడుపు లక్ష్యం

గార్డెనింగ్ అవసరాలకు ఎస్టీపీ నుంచి ప్రత్యేక పైపులైన్ ఏర్పాటు

హైదరాబాద్, నవంబర్ 1 (ప్రభాత ఉదయం)

జలమండలి 37వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో గ్రీన్ వాటర్ ట్యాంకర్ల సేవలను ప్రారంభించారు. ఇదే సందర్భంగా జలమండలి పరిధిలోని హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి రీజియన్లలోనూ గ్రీన్ వాటర్ ట్యాంకర్ల సేవలకు శ్రీకారం చుట్టారు. ఆయా ప్రాంతాల్లో ఎగ్జిక్యూటివ్



డైరెక్టర్లు, డైరెక్టర్లు (ఆపరేషన్స్), మునిసిపల్ అధికారులు సంయుక్తంగా ఈ సేవలను ప్రారంభించారు. ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని గార్డెనింగ్, ల్యాండ్‌స్కేపింగ్, నిర్మాణ పనులు తదితర తాగేతర అవసరాలకు వినియోగించడం ద్వారా తాగునీటిని సంరక్షించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం.

సచివాలయంలో 20 శాతం తాగునీటి పాడుపునకు చర్యలు:

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తాగునీటి వినియోగాన్ని 20 శాతం తగ్గించేందుకు జలమండలి ప్రత్యేక చర్యలు చేపట్టింది. ప్రస్తుతం సచివాలయానికి రోజుకు 2.50 లక్షల లీటర్ల తాగునీటిని సరఫరా చేస్తుండగా, అందులో 50 వేల లీటర్లు ఉద్యానవనాలు, పచ్చదనం నిర్వహణకు వినియోగిస్తున్నారు.ఈ నేపథ్యంలో గార్డెనింగ్, ల్యాండ్‌స్కేపింగ్ అవసరాలకు తాగునీటికి బదులుగా ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని వినియోగించాలని నిర్ణయించారు. ఇందుకోసం 20 మీణ సామర్థ్యం గల ఎస్టీపీ నుంచి సచివాలయానికి వారం రోజుల్లో ప్రత్యేక పైపులైన్ ఏర్పాటు చేయనున్నారు.ఈ చర్యల ద్వారా ప్రతిరోజూ 50 వేల లీటర్ల తాగునీటిని ఆదా చేయడంతో పాటు సచివాలయంలో మొత్తం తాగునీటి వినియోగాన్ని 20 శాతం తగ్గించాలని జలమండలి లక్ష్యంగా పెట్టుకుంది.

పోలింగ్ ప్రశాంతం

మొదటి పేజీ తరువాయి...

సరళిని పరిశీలించామన్నారు ఎస్ఈసీ. అన్ని జిల్లాల్లో పోలింగ్ తీరుపై సమీక్ష నిర్వహించామన్నారు. జిల్లాల పరిశీలకులతో ఎప్పటికప్పుడు మాట్లాడమన్నారు. శాంతిభద్రతల అంశం ప్రధానమని అధికారులకు చెప్పామన్నారు. 92 పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ ముగిసిందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా ప్రకటించారు. 11 కార్పొరేషన్లు, 73 మున్సిపాలిటీలు, 6 నగర పంచాయతీల్లో పోలింగ్ ముగిసినట్లుగా తెలిపారు. నవంబర్ 3వ తేదీన ఫలితాలు ఉంటాయని పేర్కొన్నారు. సాయంత్రం 5 గంటలలోపు బూత్‌లో ఓటు వేయడానికి క్యూలో ఉన్నవారికే అవకాశం కల్పిస్తామన్నారు. అయితే విజయవాడ 55వ డివిజన్‌లో ఓటింగ్ సమయాన్ని పొడిగించినట్టుగా వెల్లడించారు. రాత్రి 7.30 దాకా పోలింగ్ అన్నారు. ‘విజయవాడ 55వ డివిజన్‌లో బ్యాలెట్ పేపర్ మీద గుర్తులు తారుమారు కావడం కారణంగా ఓటింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. అందుకే అదనపు సమయాన్ని కేటాయించాం. మిగిలిన ప్రాంతాల్లో పోలింగ్ ముగిసినందున బ్యాలెట్ బాక్సుల తరలిస్తున్నాం. శాంతి భద్రతల అంశాన్ని ప్రధానంగా భావించి ఎన్నికలు నిర్వహించాం. వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలించాం. ఎన్నికల ఓట్ల లెక్కింపు, ఫలితాలు నవంబర్ 3వ తేదీన వెలువడుతాయి.’ అని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా పేర్కొన్నారు. నవంబర్ 2 వరకు పోలింగ్ శాతంపై స్పష్టత వస్తుందని ఎస్ఈసీ చెప్పారు. 2021లో 63.6 పోలింగ్ శాతం నమోదైందన్నారు. ఫిర్యాదులు వచ్చిన జిల్లాల కలెక్టర్, ఎస్పీల నివేదికల ఆధారంగా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఆధారాలు లేకుండా ఎలాంటి చర్యలు తీసుకోలేమని స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారమే ఎన్నికల సంఘం పనిచేస్తుందని గుర్తుచేశారు. నవంబర్ 3వ తేదీన ఓట్ల లెక్కింపు కోసం పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.

రాప్తాడు నిందితుడిపై కాల్పులు

మొదటి పేజీ తరువాయి...

అప్రమత్తమైన పోలీసులు అతడిపై కాల్పులు జరిపారు. మొత్తం ఆరు రౌండ్ల కాల్పులు జరిపినట్లు సమాచారం. ఈ ఘటనలో హేమంత్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే పోలీసులు అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కాగా, హేమంత్ దాడిలో సీఐ వెంకటేశ్వర్లు చేతికి గాయాలు అయ్యాయి. ఆత్మకూరు అటవీ ప్రాంతంలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. హేమంత్ పోలీసులపై తిరగబడటానికి గల కారణాలు, కాల్పులకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసుల అధికారిక ప్రకటన వెలువడితే ఈ ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.ఆత్మకూరు అటవీ ప్రాంతంలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. హేమంత్ పోలీసులపై తిరగబడటానికి గల కారణాలు, కాల్పులకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసుల అధికారిక ప్రకటన వెలువడితే ఈ ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.రాప్తాడులోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై జరిగిన దాడి తీవ్ర కలకలం రేపుతోంది. తరగతి గదిలోకి చొరబడిన హేమంత్ పవర్ చైన్‌సాతో బాలికపై దాడి చేయడంతో ఆమె ముఖం, తల, వీపు భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి. దాడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన మరో విద్యార్థిని కూడా గాయపడింది. తీవ్రంగా గాయపడిన బాలికను తొలుత అనంతపురం సర్వజన ఆస్పత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం అక్కడి నుంచి బెంగళూరుకు తీసుకెళ్లారు.

అసాధారణ ఉష్ణోగ్రతలు

మొదటి పేజీ తరువాయి...

ఇంపాక్ట్ ల్యాబ్ రూపొందించిన ఓ ట్రాకర్ రాబోయే ఆరు నెలల్లో ప్రపంచవ్యాప్తంగా 3.73 లక్షల మంది ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని అంచనా వేసింది. భారత్‌లో సుమారు 55 వేల మరణాలు సంభవించవచ్చని షాకిచ్చింది.

ఏడాది రికార్డు స్థాయిలో ఎల్‌నినో!

ప్రపంచవ్యాప్తంగా వాతావరణ పరిస్థితులు వేగంగా మారుతున్నాయి. ఎల్‌నినో గతంలో ఎన్నడూ లేనంత తీవ్రంగా ఈ ఏడాది మారుతోంది. 2026 సెప్టెంబర్ నాటికి పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కంటే 3 డిగ్రీలు పెరిగాయి. ఇప్పటివరకు నమోదైన ఎల్‌నినో పరిస్థితుల్లో ఇదే అత్యధిక పెరుగుదల. అందుకే దీనికి ‘సూపర్ ఎల్‌నినో’గా నామకరణం చేశారు.

భారత్‌లో 55 వేల మరణాలు?

క్లైమేట్ ఇంపాక్ట్ ల్యాబ్ రూపొందించిన ‘ఎల్‌నినో హీట్ మోర్టాలిటీ ట్రాకర్’ ప్రకారం.. 2026 అక్టోబర్ నుంచి 2027 మార్చి వరకు అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రపంచవ్యాప్తంగా 3.73 లక్షల మంది మరణిస్తారు. అత్యధిక మరణాలు గ్లోబల్ సౌత్ దేశాల్లో నమోదవుతాయి. ముఖ్యంగా భారత్‌లో అక్టోబర్ నుంచి మార్చి మధ్య 55 వేల మంది ప్రాణాలు కోల్పోవచ్చని ట్రాకర్ అంచనా వేసింది. వీరిలో అత్యధిక మరణాలు మార్చి నెలలోనే సంభవించే అవకాశం ఉందని షాకింగ్ వార్త వెల్లడించింది. నైజీరియాలో 56 వేల మరణాలు, ఇండోనేషియాలో 29 వేలు, బ్రెజిల్‌లో 19 వేల మంది అధిక ఉష్ణోగ్రతలకు మరణించే ప్రమాదం ఉంది.

ముంబైలోనూ పెరగనున్న కాలుష్యం?

ఎల్‌నినో ప్రభావంతో ముంబైలో వాయు కాలుష్యం పెరుగుతుంది. సాధారణంగా వేగంగా వీచే గాలులు నగరంలో కాలుష్యాన్ని ఒక చోట నిలవకుండా చేస్తాయి. అయితే గాలుల వేగం తగ్గితే నగరానికి సహజంగా లభించే ఈ రక్షణ తగ్గిపోతుంది. ఫలితంగా వాయు కాలుష్యం తీవ్రత పెరిగే ప్రమాదం ఉంది.

డిసెంబర్‌లో గరిష్ఠ స్థాయికి ఎల్‌నినో

ప్రపంచ వాతావరణ సంస్థ ఈ ఏడాది ఎల్‌నినోపై హెచ్చరికలు జారీ చేసింది. 1950 తర్వాత ఇదే అత్యంత బలమైన ఎల్‌నినో అనీ డిసెంబర్‌లో గరిష్ఠ స్థాయికి చేరుకోవచ్చనీ హెచ్చరించింది. ఎల్‌నినో బలపడుతున్న నేపథ్యంలో ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. కొన్ని ప్రాంతాల్లో వర్షాలు తగ్గి కరువు పరిస్థితులు ఏర్పడితే మరికొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు, వరదల ముప్పు పెరుగుతుంది.

ఎల్‌నినో అంటే ఏంటి?

ఎల్‌నినో అనేది పసిఫిక్ మహాసముద్రంలోని భూమధ్యరేఖ ప్రాంతంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా పెరిగే వాతావరణ పరిస్థితి. దీని ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా గాలుల కదలికలు, వర్షపాతం, ఉష్ణోగ్రతల్లో మార్పులు వస్తాయి. సాధారణంగా ప్రతి రెండేళ్ల నుంచి ఏడేళ్లకు ఒకసారి ఎల్‌నినో ఏర్పడుతుంది. ఇది దాదాపు 9 నుంచి 12 నెలల పాటు కొనసాగుతుంది. ఎల్‌నినోకు వ్యతిరేకమైన పరిస్థితిని ‘లా నినా’ అంటారు. ఈ రెండింటి మధ్య తటస్థ వాతావరణ పరిస్థితులు కూడా ఏర్పడుతుంటాయి.

మొత్తంగా ఈ ఏడాది ఎల్‌నినో తీవ్రత ప్రపంచ దేశాలకు సవాలుగా మారే అవకాశం కనిపిస్తోంది. ముఖ్యంగా భారత్‌లో అధిక వేడి సంబంధిత మరణాలపై వెలువడిన తాజా అంచనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సరైన ముందస్తు చర్యలు, ప్రజల్లో అవగాహన, వేడి నుంచి రక్షణ కల్పించే ఏర్పాట్లతో ముప్పును తగ్గించవచ్చు.

మీర్ ఆలం ట్యాంక్ నుంచి గ్రీన్ వాటర్ ట్యాంకర్ల పంపిణీ ప్రారంభం

శుద్ధి చేసిన నీటిని ఇతర అవసరాలకు వాడుకోవాలి: డైరెక్టర్ (ఆపరేషన్) కిరణ్ కుమార్.

ప్రతి రోటజు 51.5 ఎంఎల్ డి శుద్ధి చేసే సామర్థ్యం : డిజిఎం అశోక్

రాజేంద్రనగర్, నవంబరు 1 (ప్రభాత ఉదయం) :

ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో నీటి కొరత ఏర్పడే అవకాశాలను దృష్ట్యా ఎస్టిపీ ల ద్వారా శుద్ధి చేసిన జలాలను ప్రజా ఇతర అవసరాలకు వినియోగించుకునేలా హైదరాబాద్ జలమండలి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మీర్‌ఆలం రిజర్వాయర్ వద్ద గల సివరేజీ ట్రీట్ మెంట్ ప్లాంట్‌లో శుద్ధి చేసిన నీటిని ట్యాంకర్ల ద్వారా ప్రజలకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఆ సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) కిరణ్ కుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఎస్టీపీ ప్లాంట్లలో శుద్ధి చేసిన నీటిని తాగునీటికి కాకుండా ఇతర ప్రజా అవసరాలకు వినియోగించుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో నీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, నీటి వృథాను అరికట్టాలని పిలుపునిచ్చారు. శుద్ధి చేసిన నీటిని ట్యాంకర్ల ద్వారా అందుబాటులోకి తీసుకురావడం వల్ల తాగునీటి వనరులపై ఒత్తిడి తగ్గించడంతో పాటు ఇతర అవసరాలకు నీటిని సమర్థవంతంగా వినియోగించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. 10 కిలోలీటర్ల కెపాసిటీ గల ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయనున్నట్లు ఆయన తెలిపారు. దాంతో తాగునీటి పొదుపు, భూగర్భ



గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ప్రారంభోత్సవం లో పాల్గొన్న జలమండలి డైరెక్టర్ (ఆపరేషన్) కిరణ్ కుమార్

జలాల సంరక్షణ సాధ్యమవుతుందని, ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని నిర్మాణ పనులు, గార్డెనింగ్, ల్యాండ్‌స్కేపింగ్, పారిశ్రామిక అవసరాలకు వినియోగించుకోవచ్చని తెలిపారు. మీర్ ఆలం ఎస్టీపీలకు ప్రతి రోజు 10 ఎంఎల్ డితో పాటు మరోట 41.5 ఎంఎల్ డి నీటిని శుద్ధి చేసే సామర్థ్యం ఉందని చెప్పారు. దాంతో దాదాపు ప్రతి రోజు 51.5 ఎంఎల్ డి ను శుద్ధి సమార్థ్యం ఉన్నట్లు తెలిపారు. శుద్ధి చేసిన నీటిని గ్రీన్ ట్యాంకర్ల ద్వారా కాలవసిన వారు జలమంలి అందుబాటులో ఉంచిన ఆన్ లైన్ యాప్ లో బుక్ చేసుకుంటే అందించగలమని తెలిపారు. తాగేతర అవసరాలకు సరఫరా చేయడానికి జలమండలి నిర్ణయించిందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు జలమండలి మొబైల్ యాప్ ద్వారా గ్రీన్ వాటర్ ట్యాంకర్లను బుక్ చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి చార్మినార్ జోన్ సిజి ఎం కిశోర్, 8 నుంచి 12 డివిజన్ల జీఎంలు సాయి లక్ష్మి, జాన్ షరీఫ్, భాస్కర్, మీర్ ఆలం ఎస్టిపిల డివిజి మాదవ అశోక్ తోపాటు పలువురు డిప్యూటీ జనరల్ మేనేజర్లు, వివిధ సెక్షన్ల మేనేజర్లు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ లోని జాతీయ చిరు ధాన్యాల పరిశోధనా సంస్థ (ఐ ఐ ఎం ఆర్) ను సందర్శించి అక్కడ జరుగుతున్న పరిశోధనలను పరిశీలిస్తున్న ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ (ఐ సీ ఏ ఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ మంగీలాల్ జాట్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (క్రాప్ సైన్సెస్) డాక్టర్ డి కె యాదవ లు. చిత్రంలో ఐ ఐ ఎం ఆర్ డైరెక్టర్ డాక్టర్ సి తారా సత్యవతి లు. ఐ ఐ ఎం ఆర్ లో జరుగుతున్న పరిశోధనలను అడిగి తెలుసుకున్నారు.

బుద్వేల్, ప్రభాత ఉదయం.





బండ్లగూడ భవానీ కాలనీ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్న సభ్యులు

రాజేంద్రనగర్, నవంబర్ 1(ప్రభాత ఉదయం)

జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బండ్లగూడభవానీ కాలనీ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ను తీ ఎన్నుకున్నారు. ఆదివారం నిర్వహించిన కాలనీ అసోసియేషన్ కమిటీ ఎన్నికల్లో కాలనీ సభ్యులు పూర్తి గా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాలనీ నూతన కమిటీ అధ్యక్షులుగా అశోక్ కుమార్ డి, ఉపాధ్యక్షుడుగా కె. లక్ష్మణ,ప్రధాన కార్యదర్శి గా మధుసూదన్ రావు,సంయుక్త కార్యదర్శి గా తిరుపతయ్య, కోశాధికారిగా రాజశేఖర్,మహిళా ప్రతినిధి గా అర్చన,ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు క్రిస్టోఫర్, అనూప్, రాజశేఖర్ రెడ్డి, వెంకటేష్, సందీప్, సందకుమార్ రెడ్డి, కిరణ్ బుడ్డే, జనార్దన్, అనిల్ కుమార్ రెడ్డి, పవార్ లను సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ... భవానీ కాలనీ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, పరిశుభ్రత, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, కాలనీ వాసుల సహకారంతో పనిచేస్తామన్నారు. కాలనీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరి సూచనలు, సహకారం తీసుకుని ఐకమత్యంతో ముందుకు వెళ్తున్నా మన్నా రు .తమపై నమ్మకం ఉంచి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నికలను సజావుగా, పారదర్శకంగా మరియు విజయవంతంగా నిర్వహించిన ఎన్నికల కమిటీ సభ్యులకు నూతన కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఎన్నికల ప్రక్రియలో సహకరించిన కాలనీ వాసులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.




టేబుల్ టెన్నిస్ క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులతో బిజేపీ నాయకులు తోకల శ్రీనివాస్ రెడ్డి

యువత క్రీడలలో రాణించి రాష్ట్రానికి పేరు తీసుకురావాలి

తోకల శ్రీనివాస్ రెడ్డి

బుద్వేల్, నవంబరు 1 (ప్రభాత ఉదయం)

క్రీడలు యువత లో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిసా యని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మైలార్‌దేవుపల్లి పల్లెచెరువు సమీపం లో ఉన్న మహవీర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ లో సంరెడ్డి సుదర్శన్ రెడ్డి మెమోరియల్ తెలంగాణ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ముగింపు వేడుకలలో ఆదివారం సాయంత్రం ఆయన పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. క్రీడాకారులు నిరంతరం సాధన చేస్తు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షురాలు కె కె మహేశ్వరి, ప్రధాన కార్యదర్శి పి నాగేందర్ రెడ్డి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎ.ఎల్ నరేశ్ రెడ్డి, ధనుంజయ రెడ్డి లు పాల్గొన్నారు.



పట్టభద్రులకు ఓటరు దరఖాస్తు ఫారాలను అందచేస్తున్న జి ఆర్ ఎస్ కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్ వెంకటేష్

కాటేదాన్ డివిజన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ప్రచారం

బుద్వేల్, నవంబరు 1 (ప్రభాత ఉదయం) :

కాటేదాన్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్‌నగర్, వెంకటేశ్వర కాలనీ మరియు నేతాజీ నగర్‌లలో డిగ్రీ/గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న యువతీ యువకులకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉచితంగా దరఖాస్తు ఫారాలను లను అందజేశారు.ఈ కార్యక్రమంలో కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ , బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని కాలనీలలో పర్యటించారు. అర్హులైన గ్రాడ్యుయేట్ యువకులను కలిసి వారికి దరఖాస్తు ఫారాలను స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ... శ్రీరామ్ నగర్, వెంకటేశ్వర కాలనీ, నేతాజీ నగర్ కాలనీలలో డిగ్రీ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. డివిజన్ పరిధిలోని నిరుద్యోగ యువతకు నిరంతరం అందుబాటులో ఉంటూ అండగా ఉంటామని తెలిపారు. కాలనీల అభివృద్ధికి, యువత భవిష్యత్తుకు తమ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సమయానికి దరఖాస్తులను పూర్తి చేసి సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మైసి రెడ్డి కొంపల్లి జగదీష్ , ప్రవీణ్ , వెంకటరమణ అనిల్ , సంతు గౌడ్ , సంతోష్ , శివ నందు , మేధావులు రిషి , నరేష్ యోగి , బొడ్రాయి శివ , కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు..

రామ్‌లీలా మైదానంలో ఇండియా కూటమి గర్జన

మొదటి పేజీ తరువాయి...

మాట్లాడారు. గత ఐదారేళ్లుగా రాహుల్ గాంధీ ఎన్నికల సంఘం పనితీరు, ఓటర్ల జాబితాలో అక్రమాలపై ప్రజలను అప్రమత్తం చేస్తున్నారని తెలిపారు. తొలుత కొందరు ఈ అంశాన్ని రాజకీయ విమర్శగా భావించినప్పటికీ, ఇప్పుడు ఎన్నికల సంఘంలోని సభ్యుల నుంచే అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధంగా, స్వతంత్రంగా వ్యవహరించాల్సిన ఎన్నికల సంఘం ప్రభుత్వ అభిప్రాయాలకు అనుగుణంగా కాకుండా తన స్వతంత్ర నిర్ణయాలతో పనిచేయాలని స్పష్టం చేశారు.భారత రాజ్యాంగం ప్రతి అర్హత కలిగిన పౌరుడికి సమానమైన ఓటు హక్కును కల్పించిందని, ఆ హక్కును హరించడమంటే ప్రజాస్వామ్య పునాదులను దెబ్బతీయడమేనని భట్టి విక్రమార్క అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించడానికి లక్షలాది మంది ప్రాణత్యాగం చేశారని, ఎంతోమంది మహనీయుల కృషి ఫలితంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి రాజ్యాంగాన్ని అందించారని గుర్తుచేశారు.ఖర్గే, రాహుల్ గాంధీల పిలుపుతో నిర్వహించిన ఈ మహా ర్యాలీ చారిత్రాత్మకమని, ప్రతి పౌరుడికి తన ఓటు హక్కును కాపాడుకోవాలనే లక్ష్యంతో ఈ ఉద్యమం సాగుతోందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా ప్రజలు ఏకమై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి నియోజకవర్గంలో సుమారు 20 వేల నుంచి 25 వేల ఓట్లను తొలగించేందుకు ప్రయత్నాలు జరిగాయని ఆరోపించారు. అయినప్పటికీ, 40 వేల నుంచి 60 వేల మెజారిటీ ఉన్న నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారని

ఏడుకొండల వెంకన్న ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యేటి.ప్రకాష్ గౌడ్

కుటుంబ సమేతంగా వెంకటేశ్వరుని సేవలో ఎమ్మెల్యే

రాజేంద్రనగర్,నవంబర్01(ప్రభాత ఉదయం)

కలియుగ ప్రత్యక్ష దైవంగా పూజలు అందుకుంటున్న తిరుమలలోని శ్రీవెంకటేశ్వరస్వామిని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ కుటుంబ సభ్యులతో కలసి ఆదివారం దర్శించుకున్నారు.కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించారు.ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...శ్రీవేంకటేశ్వరుడి కటాక్షాలతో ఎమ్మెల్యేగా నాలుగుసార్లు గెలుపొందానని తెలిపారు. స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలని శ్రీవారిని కోరినట్లు ప్రకాష్ గౌడ్ తెలిపారు.నియోజకవర్గ ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని స్వామివారు ప్రసాదించాలని కోరుకున్నానని ఆయన వివరించారు.దర్శించుకున్న వారిలో ఎమ్మెల్యే కూతురు,అల్లుడు, మనుమడు,మనుమరాలు,ఇతర కుటుంబ సభ్యులు ఉన్నారు.



ఓటు చోరీ ఆరోపణలపై ఆరాంఘర్‌లో యూత్ కాంగ్రెస్ నిరసన

రాజేంద్రనగర్, నవంబర్ 1 (ప్రభాత ఉదయం)

ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత కీలకమైన ఓటు హక్కును పరిరక్షించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని, ఓటు చోరీకి సంబంధించిన ఆరోపణలపై కేంద్ర ఎన్నికల సంఘం సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేస్తూ రాజేంద్రనగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఆరాంఘర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఢిల్లీలో నిర్వహిస్తున్న ఓటు చోరీ బహిరంగ సభకు మద్దతుగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఓటు చోరీ వ్యవహారంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ...ఓటు చోరీ వ్యవహారంలో కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు పవిత్రతను కాపాడటమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పోరాటం కొనసాగిస్తోందని పేర్కొన్నారు.



ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని, ఆ హక్కుకు భంగం కలిగించే ఏ చర్యనైనా ప్రజాస్వామ్యవాదులంతా వ్యతిరేకించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పడమటి శ్రీధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, ముడుమాల శ్రీకాంత్, మజ్జిగ నరసింహ యాదవ్, మామిళ్ల మహేష్, రవీందర్ ముదిరాజ్, మజ్జిగ పాండు యాదవ్, శంకర్ చారి, మజ్జిగ నర్సింగ్ యాదవ్, ఏజాజ్, మల్లికార్జున, బాలరెడ్డి, మనోహర్, నికేతన్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

శుద్ధి చేసిన నీటిని ఇతర అవసరాలకు వాడుకోవాలి

డైరెక్టర్ (ఆపరేషన్) కిరణ్ కుమార్

మీర్ ఆలం ట్యాంక్ నుంచి గ్రీన్ వాటర్ ట్యాంకర్ల పంపిణీ ప్రారంభం... ప్రతి రోజు 51.5 ఎంఎల్ డి శుద్ధి చేసే సామర్థ్యం : డిజిఎం అశోక్





రాజేంద్రనగర్ ,నవంబర్ 1 (ప్రభాత ఉదయం)

ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో నీటి కొరత ఏర్పడే అవకాశాలను దృష్ట్యా ఎస్ టిపి ద్వారా శుద్ధి చేసిన జలాలను ప్రజా ఇతర అవసరాలకు వినియోగించుకునేలా హైదరాబాద్ జలమండలి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మీర్‌ఆలం రిజర్వాయర్ వద్ద గల సివరేజీ ట్రీట్ మెంట్ ప్లాంట్‌లో శుద్ధి చేసిన నీటిని ట్యాంకర్ల ద్వారా ప్రజలకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఆ సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) కిరణ్ కుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఎస్టీపీ ప్లాంట్లలో శుద్ధి చేసిన నీటిని తాగునీటికి కాకుండా ఇతర ప్రజా అవసరాలకు వినియోగించుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో నీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, నీటి వృథాను అరికట్టాలని పిలుపునిచ్చారు. శుద్ధి చేసిన నీటిని ట్యాంకర్ల ద్వారా అందుబాటులోకి తీసుకురావడం వల్ల తాగునీటి వనరులపై ఒత్తిడి తగ్గించడంతో పాటు ఇతర అవసరాలకు నీటిని సమర్థవంతంగా వినియోగించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. 10 కిలోలీటర్ల కెపాసిటీ గల ట్యాంకర్ల ద్వారా



సరఫరా చేయనున్నట్లు ఆయన తెలిపారు. దాంతో తాగునీటి పొదుపు, భూగర్భ జలాల సంరక్షణ సాధ్యమవుతుందని, ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని నిర్మాణ పనులు, గార్డెనింగ్, ల్యాండ్‌స్కేపింగ్, పారిశ్రామిక అవసరాలకు వినియోగించుకోవచ్చని తెలిపారు. మీర్ ఆలం ఎస్టీపీలకు ప్రతి రోజు 10 ఎంఎల్ డితో పాటు మరోట 41.5 ఎంఎల్ డి నీటిని శుద్ధి చేసే సామర్థ్యం ఉందని చెప్పారు. దాంతో దాదాపు ప్రతి రోజు 51.5 ఎంఎల్ డి ను శుద్ధి సమర్థ్యం ఉన్నట్లు తెలిపారు. శుద్ధి చేసిన నీటిని గ్రీన్ ట్యాంకర్ల ద్వారా కాలవసిన వారు జలమంలి అందుబాటులో ఉంచిన ఆన్ లైన్ యాప్ లో బుక్ చేసుకుంటే అందించగలమని తెలిపారు. తాగేతర అవసరాలకు సరఫరా చేయడానికి జలమండలి నిర్ణయించిందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు జలమండలి మొబైల్ యాప్ ద్వారా గ్రీన్ వాటర్ ట్యాంకర్లను బుక్ చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి చార్మినార్ జోన్ సిజి ఎం కిశోర్, 8 నుంచి 12 డివిజన్ల జీఎంలు సాయి లక్ష్మి, జాన్ షరీఫ్, భాస్కర్, మీర్ ఆలం ఎస్టిపిల డివిజి మాదవ అశోక్ తోపాటు పలువురు డిప్యూటీ జనరల్ మేనేజర్లు, వివిధ సెక్షన్ల మేనేజర్లు పాల్గొన్నారు.

అమిత్ షా 'మహా పాదయాత్ర'ను విజయవంతం చేయండి!

బీజేపీ శ్రేణులకు రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్ పిలుపు

మసీదుబండలో శేరిలింగంపల్లి నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం.. భారీగా తరలిరావాలని కార్యకర్తలకు దిశానిర్దేశం

శేరిలింగంపల్లి : నవంబర్ 1, (ప్రభాత ఉదయం)

ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నేతృత్వంలో నవంబర్ 2న నిర్వహించనున్న 'మహా పాదయాత్ర'ను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రవికుమార్ యాదవ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ పాదయాత్రను విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని, నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. మహా పాదయాత్ర సన్నాహాల్లో భాగంగా మసీదుబండలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రవికుమార్ యాదవ్‌తో పాటు మహా పాదయాత్ర కన్వీనర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిద్ధం నరేష్, జిల్లా ఇన్‌ఛార్జ్ ఆలె భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాదయాత్ర విజయవంతానికి చేపట్టాల్సిన కార్యాచరణ, ప్రజలను భాగస్వాములను చేసే అంశాలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ... నవంబర్ 2న సాయంత్రం 4 గంటలకు నిజాం కాలేజీ ఎదురుగా ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి మొజంజాహీ మార్కెట్ చౌరస్తా వరకు మహా పాదయాత్ర సాగుతుందని తెలిపారు.



మహాపాదయాత్ర విజయవంతం చేయాని కార్యకర్తలు సమావేసంలో రవికుమార్ యాదవ్ ఇతర నాయకులు..

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పాదయాత్రకు విస్తృత మద్దతు సమీకరించాలని సూచించారు. జిల్లా ఇన్‌ఛార్జ్ ఆలె భాస్కర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ లక్ష్యంగా చేపడుతున్న మహా పాదయాత్రకు ప్రజలంతా ఏకమై మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. బీజేపీ శ్రేణులు ఉత్సాహంతో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, ఎల్లేష్, అనిల్ గౌడ్, మాణిక్ రావు, స్వామి గౌడ్, దయాకర్, గోపాల్ రావు, దుర్గా ప్రసాద్‌తో పాటు శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నారుల చిరునవ్వుల్లో దీపావళి వెలుగులు!

సిద్ధిక్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో తారల సందడి.. విద్యార్థులతో కలిసి పండుగ సంబరాలు

శేరిలింగంపల్లి : నవంబర్ 2, (ప్రభాత ఉదయం)

పేద, మధ్యతరగతి కుటుంబాల చిన్నారులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలో సినీ తారల సందడి నెలకొంది. తెరపై కనిపించే ప్రముఖులు తమ మధ్యకు రావడంతో విద్యార్థుల ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. తారల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన దీపావళి వేడుకలు చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు పూయించాయి. చదువుతో పాటు సంతోషకరమైన అనుభవాలను అందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మధుర జ్ఞాపకంగా నిలిచింది.దీపావళి పండుగను పురస్కరించుకుని సిద్ధిక్‌నగర్‌లోని ఎంపీపీఎస్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తారల ఫౌండేషన్ (టీఎఫ్‌సీ) ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, సినీ నటి మంచు లక్ష్మి, ప్రముఖ నటి ఫరియా అబ్దుల్లా, బిగ్‌బాస్ ద్వారా గుర్తింపు పొందిన చరణ్ ఈ కార్యక్రమానికి హాజరై విద్యార్థులతో కలిసి పండుగ సంబరాల్లో పాల్గొన్నారు. సినీ ప్రముఖులను ప్రత్యక్షంగా చూసే అవకాశం రావడంతో చిన్నారుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. వారితో ముచ్చటిస్తూ, పండుగ ఆనందాన్ని పంచుకుంటూ విద్యార్థులు సందడి చేశారు. ప్రముఖుల రాకతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.



దీపావళి సంబరాలలో పాల్గొన్న సిని నటీ మంచులక్ష్మి తోపాటు ఇతర నటీమణులు ఉపాధ్యాయులు..

చదువుతో పాటు ఆనందానుభూతుల!

విద్యార్థుల సమగ్ర వికాసానికి పాఠ్యాంశాలతో పాటు సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, సామాజిక అవగాహనను పెంపొందించే కార్యక్రమాలు కూడా అవసరం. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే చిన్నారులకు ఇలాంటి ప్రత్యేక సందర్భాలు కొత్త అనుభవాలను అందిస్తాయి. విద్యార్థులతో మమేకమై పండుగ ఆనందాన్ని పంచుకోవడం ద్వారా తారల ఫౌండేషన్ ఈ వేడుకలకు ప్రత్యేకతను తీసుకొచ్చింది. మంచు లక్ష్మి చొరవతో నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థులకు మధురానుభూతులను మిగిల్చాయి. చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను ప్రోత్సహిస్తూ, వారి కలలకు అండగా నిలిచే ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు

విద్యార్థులతో కలిసి దీపావళి సంబరాల్లో పాల్గొని వారిలో ఆనందాన్ని నింపిన మంచు లక్ష్మి, ఫరియా అబ్దుల్లా, చరణ్‌లకు, కార్యక్రమ నిర్వహణలో భాగస్వాములైన తారల ఫౌండేషన్ బృందానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు విరియడం, వారి కలలకు ప్రోత్సాహం లభించడం.. అదే నిజమైన పండుగ వెలుగు అనే సందేశాన్ని సిద్ధిక్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన దీపావళి వేడుకలు చాటిచెప్పాయి.



డంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేస్తున్న పోలీసులు..

మద్యం ఖుతులో స్టీరింగ్ పట్టారా.. మీ ప్రాణాలకే కాదు, ఇతరుల జీవితాలకూ ముప్పే!

ఒక్క రాత్రి నిర్లక్ష్యం.. 205 మందిపై కేసులు.. 10 ఏళ్ల జైలు శిక్ష పడే ప్రమాదం!

సైబరాబాద్‌లో వారాంతపు ప్రత్యేక తనిఖీలు.. మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవని పోలీసుల హెచ్చరిక

శేరిలింగంపల్లి : నవంబర్ 2, (ప్రభాత ఉదయం)

మద్యం తాగితే మత్తు కొంతసేపటికే తగ్గిపోవచ్చు.. కానీ ఆ మత్తులో తీసుకునే ఒక్క తప్పుడు నిర్ణయం జీవితాన్నే మార్చేయవచ్చు! చేతిలో వాహనం.. ఒంట్లో మద్యం.. రోడ్డుపై వేగం.. ఈ మూడు కలిస్తే ప్రమాదానికి ఆహ్వానం పలికినట్టే. క్షణిక ఆనందం కోసం ప్రాణాలను పణంగా పెట్టొద్దని పోలీసులు హెచ్చరిస్తున్నా, కొందరిలో మాత్రం మార్పు కనిపించడం లేదు. సైబరాబాద్ పరిధిలో వారాంతపు ప్రత్యేక మద్యం తనిఖీల్లో ఏకంగా 205 మంది పట్టుబడటమే ఇందుకు నిదర్శనం. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన 205 మందిపై కేసులు నమోదు చేశారు. వీరిలో 177 మంది ద్విచక్ర వాహనదారులు, ఎనిమిది మంది ఆటో డ్రైవర్లు, 20 మంది కార్ల డ్రైవర్లు ఉన్నారు. భారీ వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారు ఎవరూ లేరు. ఈ వివరాలను సైబరాబాద్ ట్రాఫిక్ అదనపు ఉప కమిషనర్ జి. నరేందర్ వెల్లడించారు.

మద్యం మోతాదు పెరిగే కొద్దీ.. ప్రమాదం మరింత ఎక్కువ!

పట్టుబడిన వారిలో 174 మందికి రక్తంలో మద్యం స్థాయి 100 మిల్లీలీటర్లకు 36 నుంచి 200 మిల్లీగ్రాముల మధ్య నమోదైంది. మరో 20 మందికి 201 నుంచి 300 మిల్లీగ్రాముల మధ్య, 11 మందికి 301 నుంచి 550 మిల్లీగ్రాముల మధ్య ఉన్నట్లు పరీక్షల్లో తేలింది. అధిక మోతాదులో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై పోలీసులు తీవ్రంగా స్పందించారు.

జరిమానాతో సరిపెట్టుకోరు.. కోర్టు మెట్లు ఎక్కాల్సిందే!

పట్టుబడిన వారందరినీ చట్ట ప్రకారం కోర్టులో హాజరుపరచనున్నట్లు అధికారులు తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం చిన్న తప్పిదం కాదని, అది ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే చర్య అని స్పష్టం చేశారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదానికి కారణమైతే, వర్తించే చట్టపరమైన నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భారతీయ న్యాయ సంహిత 2023లోని 105వ సెక్షన్ కింద వర్తించే పరిస్థితుల్లో కేసు నమోదైతే గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.

గత వారంలో 289 కేసుల పరిష్కారం

గత నెల 26 నుంచి 31వ తేదీ వరకు మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసుల్లో న్యాయస్థానాలు 289 కేసులను పరిష్కరించాయి. వీరిలో 26 మందికి జరిమానాతో పాటు జైలు శిక్ష విధించగా, ఇద్దరికి జరిమానాతో పాటు సామాజిక సేవ చేయాలని ఆదేశించాయి. మరో 261 మందికి జరిమానా విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

పోలీసుల హెచ్చరిక ఒక్కటే.. మద్యం సేవిస్తే వాహనం నడపొద్దు! ఇంటికి సురక్షితంగా చేరుకోవాలంటే ముందుగానే ప్రత్యామ్నాయ ప్రయాణ ఏర్పాట్లు చేసుకోవాలి. మీ కోసం ఎదురుచూసే కుటుంబాన్ని గుర్తుంచుకోండి.. మత్తులో స్టీరింగ్ పట్టి మీ జీవితాన్ని, మరొకరి కుటుంబాన్ని ప్రమాదంలోకి నెట్టకండి.





60 ఏళ్ల తర్వాత అంజన్నకు చందనోత్సవం

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 1 (ప్రభాత ఉదయం):

ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన కొండగట్టులో వెలసినఆంజనేయస్వా మికి 60 ఏళ్ల తర్వాత చందనోత్సవం నిర్వహిస్తున్నారు. ఇందుకుఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మహత్కార్యానికి రాష్ట్ర ముఖ్యమంత్రితోపాటు, మంత్రులు, ఎమ్మెల్యేలు, దేవాదాయశాఖ ఉన్న తాధికారులు, ఇతర ప్రముఖులకుఆహ్వానాలు కూడా అదజేయాలని నిర్ణయించారు.గతంలో అంజన్న మూలవిరాట్ను అర్చకులు ప్రతి శనివారం మాత్రమే చందనం తోఅలంకరిం చేవారు. కొన్నేళ్ల తర్వత విగ్రహం పై చందనం 2 అడుగుల మందంఏర్పడటం తోఎలుకలు బొరియలు చేయడం తోరాలిపోవడం వల్ల దానినితొలగిం చడానికి 60 ఏళ్ల క్రితం తొలిసారిగా అర్చకులు, ధర్మపురికి చెందిన బ్రాహ్మణులచం దనోత్సవం నిర్వహించారు. అంతకు ముందు వరకు స్వామివారి నిజరూపం ఎలాఉండేదో ఎవరికీ తెలియదు. అదే ఆకారాన్ని అప్ప టిచిత్రకారుడు అలిశెట్టి మహరాజ్ గీయడం తో బహుళ ప్రాచుర్యంలోకి వచ్చింది. 60 ఏళ్ల తర్వా త ప్రస్తుతం స్వా మివారి విగ్రహం పై ఉన్నచందనాన్ని తొలగించి,గోపురాలపై ధ్వంసమైన సుదర్శన చక్రాలు, ప్రధాన గోపురం పై కలశాల స్థాపన, ఆలయగోపురాలపై శిథిలమైన దేవతామూర్తుల విగ్రహాలను మరమ్మతు చేయించడానికినిర్ణయిం చారు. నవంబరు 16 నుంచి 20 వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు నిర్వహిం చడానికి దేవాదాయశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

దొడ్డు బియ్యం ఎగుమతి.. 'సన్న'గా దిగుమతి

సన్న ధాన్యం సాగు చేసిన రైతుల్లో సన్నగిల్లుతున్న ఆశలు





ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 1 (ప్రభాత ఉదయం):

సన్నబియ్యం ధరలు మార్కెట్లో చుక్కలను అంటుతున్నవిషయం తెలిసిందే. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకున్న వ్యాపారులు రేషన్ కిందఇస్తున్న సన్నబియ్యాన్ని బ్రాండెడ్ పేరిట విక్రయిస్తూ అడ్డగోలుగా దండుకుం టున్నారు.ఇప్ప టికే టాస్క్ ఫోర్స్ పోలీసులు నగరం లోని హన్మాన్ రైస్మిల్లులో రేషన్ బియ్యాన్నిపాలిష్ చేసి మార్కెట్లో విక్రయిస్తుండగా పట్టుకున్నారు. దీంతో వ్యాపారులు తమరూటు మార్చుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం మిల్లుల్లో ధాన్యం , బియ్యం నిల్వలపై నిరం తరం తనిఖీలుచేస్తుండటంతో జిల్లాలో రేషన్ బియ్యాన్ని బ్రాండ్ సంచుల్లో నింపడం కుదరడంలేదు. ఈ నేపథ్యం లో రేషన్ బియ్యాన్ని రాష్ట్రం దాటించి అక్కడ నుంచి తిరిగి జిల్లాకు తీసుకొచ్చి విక్రయిస్తున్నా రు. ఇటీవల మహారాష్ట్ర, చత్తీస్గఢ్ రాష్ట్రాల నుంచిసన్న బియ్యం సరఫరా చేస్తున్నారు. ఇందులో బీపీటీ పేరిట రేషన్ బియ్యం తిరిగిజిల్లాలో విక్రయిస్తున్నారు.నేల రోజుల కింద జైశ్రీరాం కిలో బియ్యం రూ.70 ఉం టే ప్రస్తుతం రూ.96 పలుకుతోంది. హెచ్ఎం టీ రూ.60 ఉం టే ప్రస్తుతం రూ.88, బీపీటీ రూ.50 ఉ ంటే ప్రస్తుతం రూ.70 పలుకుతున్నాయి.ఓ రైస్ డిపో యజమానిని సంప్రదించగా ఇతర రాష్ట్రాల నుం చి వచ్చేసన్న బియ్యం లో జైశ్రీరాం , హెచ్ఎం టీ రకాలలో స్టీం రైస్ మాత్రమే కొనుగోలుచేస్తున్నామని, బీపీటీ తరహా సన్న బియ్యం కొనుగోలు చేయడాన్నిమానుకున్నామన్నారు. ఈ సన్నబియ్యంలోరేషన్ బియ్యం ఉన్నట్లు అనుమానంరావడంతో కొనుగోలు చేయడం లేదని వివరించారు. మహారాష్ట్ర, చత్తీస్గఢ్ ప్రాంతాల నుంచి వస్తున్న బియ్యం పై జిల్లా అధికారులు నిఘా ఉంచి రేషన్ బియ్యం అమ్మకాలు జరకుండా చూడాల్సిన అవసరం ఉంది.

సన్న ధాన్యం సాగు చేసిన రైతుల్లో సన్నగిల్లుతున్న ఆశలు..

సన్న ధాన్యం సాగు చేసిన రైతుల్లో ప్రస్తుతం అయోమయం నెలకొంది. ప్రభుత్వం ప్రకటించిన బోనస్ వస్తుందన్న ఆశతో సన్న రకాలు సాగు చేసిన రైతులు ఇప్పుడు ప్రైవేట్ వ్యాపారుల వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయిస్తే మద్దతు ధరతో పాటు బోనస్ లభిస్తుందన్న ఆశ ఉన్నప్పటికీ, బయట మార్కెట్లో వ్యాపారులు అధిక ధరలు ఆఫర్ చేస్తుండటంతో రైతులు ఆలోచనలో పడ్డారు.బోనస్ కంటే ప్రైవేట్ ధరలే మేలా?ప్రభుత్వం సన్న రకాల ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించింది. అయితే ఈ బోనస్కు ఏడు రకాల సన్న ధాన్యాలను మాత్రమే అర్హులుగా గుర్తించడంతో రైతుల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ప్రైవేట్ వ్యాపారులు ప్రభుత్వ మద్దతు ధర, బోనస్ కలిపి వచ్చే మొత్తానికి మించి ధరలు ఇస్తుండటంతో రైతులు ప్రైవేట్ అమ్మకాల వైపు మొగ్గు చూపుతున్నారు.ఎల్ నినో భయంతో పెరిగిన డిమాండ్!ఎల్ నినో ప్రభావంతో భవిష్యత్తులో ధాన్యం దిగుబడులు తగ్గవచ్చన్న అంచనాలు మార్కెట్లో ప్రభావం చూపుతున్నాయి. దీంతో వ్యాపారులు ముందుగానే సన్న ధాన్యం కొనుగోళ్లకు ఆసక్తి చూపుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో క్వింటాలుకు 3,300 వేల నుంచి 5 వేల వరకు ధరలు పలుకుతున్నట్లు మార్కెట్ వర్గాల సమాచారం.రైతుల ఆశలు అడియాసలేనా?సన్న ధాన్యం సాగుకు పెట్టుబడులు, పురుగుమందుల ఖర్చులు అధికం. దిగుబడి విషయంలోనూ కొన్ని రకాలపై రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో బోనస్ వస్తుందన్న నమ్మకంతో సాగు చేసిన రైతులకు అర్హత నిబంధనలు, కొనుగోలు కేంద్రాల వద్ద ఆలస్యం ఆందోళన కలిగిస్తున్నాయి.ప్రైవేట్ వ్యాపారులకు అమ్మితే వెంటనే నగదు చేతికి వస్తుండటంతో రైతులు ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. అయితే ప్రభుత్వం ప్రకటించిన బోనస్ సకాలంలో అందుతుందా? కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ జరుగుతుందా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది.రైతుల ప్రయోజనాలే లక్ష్యమైతే బోనస్ అమలులో పారదర్శకత, కొనుగోళ్లలో వేగం, గిట్టుబాటు ధర కల్పించాల్సిన అవసరం ఉందని రైతులు కోరుతున్నారు.



ప్రశాంతంగా ఎన్ఎంఎంఎస్ పరీక్ష

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 1 (ప్రభాత ఉదయం)

ప్రభుత్వ పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను 8వ తరగతి చదువుతున్న విద్యార్థుల ఉపకార వేతనం కోసం నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్షను ఆదివారం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించగా జిల్లా వ్యాప్తంగా 4 కేంద్రాల్లో 954 మంది విద్యార్థులకు గాను924 మంది విద్యార్థులు హాజరైనట్లు డీఈఓ విజయలక్ష్మి తెలిపారు.

రాక్, మన్నా సంఘాలలో బిషప్ ఎర్నెస్ట్ పి కొమానపల్లి జయంతి వేడుకలు

బుద్వేల్, నవంబరు 1 (ప్రభాత ఉదయం)



తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ విదేశాలలో ఉన్న మన్నా , రాక్ సంఘాలు, పరిచర్యల లో ఆదివారం మన్నా , రాక్ చర్చ్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ ఎర్నెస్ట్ పి కొమానపల్లి 89వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ప్రపంచ క్రైస్తవ ఆధ్యాత్మిక గురువుగా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న బిషప్ ఎర్నెస్ట్ పి కొమానపల్లి, ఆయన సహచరిణి బిషప్ రేచల్ జ్యోతి కొమానపల్లి తో కలిసి 60 సంవత్సరాలకు పూర్వం మన్నా పరిచర్యలను, రాక్ చర్చ్ మినిస్ట్రీస్ ను స్థాపించి లక్షలాది మంది ప్రజలను ఏసుక్రీస్తు మార్గంలో నడిపించడానికి కృషి చేశారు. భారతదేశంలోని వివిధ రాష్ట్రాలలో మన్నా పరిచర్యల ద్వారా క్రైస్తవ సంఘాలను స్థాపించి నడిపించడంలో వారు చేసిన కృషి మరువలేనిది. బిషప్ ఎర్నెస్ట్ పి కొమానపల్లి చేసిన సేవలను గుర్తు చేసుకుని ప్రార్థన లు నిర్వహించారు. కిస్మత్ పూర్ రాక్ చర్చ్ లో బిషప్ రేచల్ జ్యోతి కొమానపల్లి ఆధ్వర్యంలో బిషప్ ఎర్నెస్ట్ పి కొమానపల్లి జయంతి వేడుకలు నిర్వహించారు.

బిషప్ ఎర్నెస్ట్ పి కొమానపల్లి స్థాపించిన సంస్థ లు :

బిషప్ ఎర్నెస్ట్ పి కొమానపల్లి మన్నా ఫుల్ గాస్పల్ మినిస్ట్రీస్, మన్నా ఫుల్ గాస్పల్ చర్చెస్ , మన్నా మాక్సిన్, మన్నా పబ్లికేషన్స్, మన్నా బైబిల్ కాలేజెస్, మన్నా బైబిల్ ఇనిస్టిట్యూట్ స్, మన్నా రేడియో బ్రాడ్ కాస్ట్, మున్నా మాధుర్యం టీవీ ప్రోగ్రాం, మిరియం చిల్డ్రన్స్ చిల్డ్రన్ హోమ్స్, రాక్ చిల్డ్రన్స్ హోమ్స్, మిరియం కాలేజ్, మిరియం కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, రెవరెండ్ కె ఎస్ జె మెమోరియల్ హాస్పిటల్ అండ్ క్లినిక్స్ , న్యూ లైఫ్ సెంటర్ ఫర్ లెపర్స్ , మన్నా రిలీఫ్ యాక్టివిటీస్, రాక్ చర్చ్ మినిస్ట్రీస్, రాక్ చర్చెస్ , రాక్ చర్చ్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్, రాక్ చర్చ్ ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ స్, మిరియం ప్రైమరీ, హై స్కూల్, రాక్ ప్రైమరీ, హై స్కూల్ , పరంజ్యోతి ఎడ్యుకేషనల్ ఫౌండేషన్, పరంజ్యోతి పబ్లిక్ స్కూల్, పరంజ్యోతి జూనియర్ కాలేజ్, జ్యోతి ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ , కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రాజెక్ట్స్, అరుణోదయ మినిస్ట్రీస్, మన్నా గ్రాఫిక్స్ , మన్నా మీడియా సెంటర్ , మన్నా మినిస్ట్రీస్ ఇంటర్నేషనల్ లు స్థాపించి ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవ ఆధ్యాత్మిక సేవలను విస్తరింప చేశారు.

జిల్లా వ్యాప్తంగా పోలీసుల 'స్పెషల్ డ్రైవ్'

ఎస్పీ టి. శ్రీనివాస రావు ఆదేశాలతో విస్తృత తనిఖీలు

డ్రంక్ అండ్ డ్రైవ్, బెల్ట్ షాపులు, ఓపెన్ డ్రింకింగ్పై ఉక్కుపాదం

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

గద్వాల జిల్లా ప్రతినిధి,నవంబర్ 1 (ప్రభాత ఉదయం)



జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యంగా జిల్లా పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా ఆదివారం జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకుగద్వాల పట్టణం తో పాటు జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో విస్తృత ఓపెన్ బ్యూసింగ్ తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ వాహన తనిఖీలు, బెల్ట్ షాప్స్ ల తనిఖీలు నిర్వహించారు. ప్రజలకు సురక్షిత ప్రయాణాన్ని అందించడం, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడం, ట్రాఫిక్ నిబంధనల అమలును పటిష్టం చేయడంలో భాగంగా పట్టణంలోని శివారు ప్రాంతాలలో పాటు అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఎలాంటి అనుమతులు లేకుండా అనుమానస్పదంగా ఉన్న బెల్ట్ షాప్స్ ను తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్, ఇతర అవసరమైన ధ్రువపత్రాలను పరిశీలిస్తూ, ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులను గుర్తిస్తూ, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు కూడా నిర్వహించారు. అనుమతులు లేకుండా బెల్ట్ షాప్స్ నిర్వహించే వారి పై కేసులు నమోదు చేశారు అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై నిఘా ఉంచారు.అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్బెల్ట్ వినియోగించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.



అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన సైనిక్ స్కూల్ విద్యార్థులు

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 1 (ప్రభాత ఉదయం):

అండర్-19 ఎస్జీఎఫ్ అథ్లెటిక్స్ పోటీల్లో రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కరీంనగర్లోని మానేరు డ్యామ్ సమీపంలో గల ప్రాంతీయ క్రీడా పాఠశాలలో నిన్న నిర్వహించిన అండర్-19 ఎస్జీఎఫ్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ స్కూల్, రుక్మాపూర్ విద్యార్థులు సత్తా చాటారు. మొత్తం ఐదు పతకాలు సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు.బంగారు పతకాలు సాధించిన వారు:ఆర్. అభిషేక్ -- 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్,పి. జెశ్వంత్ -- 200 మీటర్ల పరుగు.డి. సిద్ధార్థ -- 400 మీటర్ల పరుగువెండి పతకాలు సాధించిన వారు:డి. వర్షిత్ -- 400 మీటర్ల పరుగు,జి. మనోహర్ -- 5 కిలోమీటర్ల పరుగు,ఈ సందర్భంగా విజేత విద్యార్థులను, వారికి శిక్షణనిచ్చిన పీఈటీలు సుమన్, విక్రమ్లను పాఠశాల డైరెక్టర్ రాజదత్త, ప్రిన్సిపాల్ పి. దేవేందర్, కె. శ్రీనివాస్, ప్రమోద్ రాజ్, ఉ పాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



సైబర్ మోసాలపై అప్రమత్తతే రక్షణ

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 1 (ప్రభాత ఉదయం):

సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో సైబర్ ఫ్లాష్ వాక్ నిర్వహించారు. జాతీయ సైబర్ భద్రత అవగాహన మాసంలో భాగంగా పాత బస్టాండ్ నుంచి తహసీల్దార్ చౌరస్తా వరకు చేపట్టిన ఈ ర్యాలీలో ఎస్పీ అశోక్ కుమార్ స్వయంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రస్తుత డిజిటల్ యుగంలో ఆన్లైన్ మోసాల బారిన పడకుండా ఉండటానికి 'హూఖాఖుజు -- ఎనxచీఖ -- ఎజు=xఖీ" (ఆగండి -- ఆలోచించండి -- ధృవీకరించండి) నినాదాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. అపరిచిత లింకులు, ఓటీపీలు, నకిలీ కస్టమర్ కేర్ నంబర్లు, డిజిటల్ అరెస్ట్ బెదిరింపులు, పెట్టుబడుల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరానికి గురైతే తక్షణమే 1930 హెల్ప్లైన్ నంబర్ లేదా జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, టౌన్ సీఐ కరుణాకర్, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, పోలీసు సిబ్బంది, మెడికల్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.



ఘనంగా విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ ముగింపు కార్యక్రమం

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 1 (ప్రభాత ఉదయం):

నైతిక విలువలు, పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించే లక్ష్యంతో ఎన్టీపీసీ రామగుండం అండ్ తెలంగాణలో శనివారం నిర్వహించిన విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్--2026 ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్టీపీసీ రామగుండం అండ్ తెలంగాణ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, హెడ్ ఆఫ్ ప్రాజెక్ట్ ఫైజ్ తయ్యబ్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎన్టీపీసీ గీతాలాపన, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో తెలంగాణ సీఎజీఎం (ఓ అండ్ ఎం) ముకుల్ రాయ్‌తో పాటు పలువురు జనరల్ మేనేజర్లు, వివిధ విభాగాల అధిపతులు (హెచ్ఓడీలు), అదనపు జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు. విజిలెన్స్ అవేర్‌నెస్ క్యాంపెయిన్--2026లో భాగంగా నిర్వహించిన వివిధ అవగాహన కార్యక్రమాలు, కార్యకలాపాలపై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. అలాగే లఘు చిత్రాలు, విజిలెన్స్ అవగాహన జింగిల్స్, ప్రచార వీడియోలు తదితర మీడియా కార్యక్రమాలను ప్రదర్శించారు. నైతిక విలువలు, విజిలెన్స్‌పై ప్రజల్లో అవగాహన కల్పించడంలో సృజనాత్మక సమాచార మాధ్యమాల ప్రాధాన్యతను ఈ ప్రదర్శనలు చాటిచెప్పాయి.ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఫైజ్ తయ్యబ్ మాట్లాడుతూ, సంస్థలోని ప్రతి స్థాయిలో నిజాయితీ, పారదర్శకత, జవాబుదారీతనాన్ని పాటించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఉద్యోగులందరూ నైతిక విలువలకు కట్టుబడి, విశ్వాసం, సుపరిపాలనతో కూడిన పని సంస్కృతిని పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్--2026 సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. కృతజ్ఞతా ప్రసంగం అనంతరం జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.ఈ సందర్భంగా నిజాయితీ, నైతికత, పారదర్శకతతో కూడిన పాలనా విలువలకు ఎన్టీపీసీ తన నిబద్ధతను పునరుద్ఘాటించింది. "సమృద్ధి కోసం నైతికత" అనే నినాద స్ఫూర్తితో సంస్థలో నైతిక విలువలు, పారదర్శకతతో కూడిన పని సంస్కృతిని మరింత బలోపేతం చేసేందుకు ఎన్టీపీసీ రామగుండం అండ్ తెలంగాణ తన నిబద్ధతను చాటిచెప్పింది.



సైబరాబాద్‌లో గ్రీన్ వాటర్ ట్యాంకర్ల సేవలు ప్రారంభం

మునిసిపల్ కమిషనర్ సృజన, జలమండలి ఈడీ మందల సంతోష్ చేతుల మీదుగా ప్రారంభం

హైదరాబాద్, నవంబర్ 1 (ప్రభాత ఉదయం)

జలమండలి 37వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం సైబరాబాద్ రీజియన్‌లో గ్రీన్ వాటర్ ట్యాంకర్ల సేవలు ప్రారంభమయ్యాయి. మునిసిపల్ కమిషనర్ సృజన, జలమండలి ఈడీ మందల సంతోష్ సంయుక్తంగా ఈ సేవలను ప్రారంభించారు. యూబీడీ పనులకు 10 కిలోలీటర్ల ట్యాంకర్ల ద్వారా తొలి సరఫరా చేపట్టారు.తాగునీటి పొదుపు, భూగర్భ జలాల సంరక్షణ లక్ష్యంగా ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని నిర్మాణ పనులు, గార్డెనింగ్, ల్యాండ్స్కేపింగ్, పారిశ్రామిక అవసరాలకు అందించనున్నారు. ముల్లకత్వా ఎస్టీపీలో రోజుకు 16 ఎంఎల్డీ నీరు తాగేతర అవసరాలకు అందుబాటులో ఉంది. ఇతర ఎస్టీపీల నుంచి కూడా సరఫరా చేయనున్నారు.ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు జలమండలి మొబైల్ యాప్ ద్వారా గ్రీన్ వాటర్ ట్యాంకర్లను బుక్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జలమండలి జీఎంలు హరీష్ శంకర్, తిప్పన్న, యూబీడీ డైరెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608